నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
29 మే 2024
పేజీలు 8

**వెర్‌స్టాపెన్**

జపనీస్ ఫార్ములా వన్ గ్రాండ్ ప్రి రేసును మ్యాక్స్ వెర్‌స్టాపెన్ గెలిచాడు. ఏప్రిల్ 7న జరిగిన తుదిపోరులో రెడ్‌బుల్ డ్రైవర్ వెర్‌స్టాపెన్ గంటా 54 నిమిషాల 23 సెకన్లలో ముగించి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ విజయంతో వెర్‌స్టాపెన్ 26 పాయింట్లు సాధించాడు. ఓవరాల్‌గా 77 పాయింట్లతో డ్రైవర్స్ చాంపియన్‌షిప్‌లో వెర్‌స్టాపెన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సెర్గియో పెరెజ్ (64), చార్లెస్ లెక్లెర్క్ (59) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

# నిజాం రాజు ఏర్పాటు చేసిన మొదటి థర్మల్ పవర్ స్టేషన్ ఏది?

**1. కింది వాటిని జతపర్చండి.**
ఎ. హైదరాబాద్ జాగీర్దారీ రద్దు, క్రమబద్ధీకరణ చట్టం — 1. 1949
బి. హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం — 2. 1950
సి. ప్రభుత్వ అసైన్డ్ భూముల (బదిలీల నిషేధం) చట్టం — 3. 1977
డి. లైసెన్స్‌డ్ సాగుదార్ల చట్టం — 4. 2011
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**2. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2021 ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన సాగు నీటి ఆధారాలు గోదావరి, కృష్ణా నదుల జలాలు మన రాష్ట్రంలో వాడుకోవడానికి ఎన్ని టీఎంసీలు కేటాయించారు?**
1) గోదావరి నుంచి 927.94 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 299 టీఎంసీలు
2) గోదావరి నుంచి 967.94 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 289 టీఎంసీలు
3) గోదావరి నుంచి 967.94 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 299 టీఎంసీలు
4) గోదావరి నుంచి 977.94 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 289 టీఎంసీలు

**3. తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్-2023 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో పూర్తయిన భారీ సాగునీటి ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు ఎన్ని?**
1) 16, 6 2) 9, 24
3) 27, 10 4) 9, 27

**4. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో సరైనవి గుర్తించండి?**
ఎ. ఈ ప్రాజెక్టును గోదావరి నదిపై నిర్మించారు
బి. గత డా. బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును రీ-ఇంజినీరింగ్, రీ డిజైనింగ్ చేసిందే నేటి కాళేశ్వరం ప్రాజెక్టు
సి. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు ప్రవహించే ప్రాంతాల్లో ఉండే గ్రామాల తాగునీటి అవసరాలు తీర్చేందుకు 10 టీఎంసీలు, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీటి కోసం 30 టీఎంసీలు, మరో 16 టీఎంసీలు పారిశ్రామిక అవసరాలకు కేటాయించాలని నిర్ణయించారు
డి. కాళేశ్వరం ప్రాజెక్టు-తెలంగాణ ప్రగతి రథం అనే పుస్తక రచయిత- శ్రీధర రావు దేశ్‌పాండే
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, డి 4) అన్నీ సరైనవే



**5. కింది వాటిని జతపర్చండి.**
**ప్రాజెక్టు — జిల్లా**
ఎ. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం — 1. వనపర్తి
బి. సరళాసాగర్ ప్రాజెక్టు — 2. నిజామాబాద్
సి. డిండి ఎత్తిపోతల పథకం — 3. జయశంకర్ భూపాలపల్లి
డి. అర్గుల రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం — 4. నల్లగొండ
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**6. టీఎస్ ఐ పాస్ ద్వారా 2015-23 జనవరి వరకు అత్యధిక అనుమతులు ఇచ్చిన పరిశ్రమలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. సూక్ష్మపరిశ్రమలు
బి. చిన్న పరిశ్రమలు
సి. మధ్యతరహా పరిశ్రమలు
డి. పెద్ద పరిశ్రమలు ఇ. మెగా పరిశ్రమలు
1) ఎ, బి, సి, డి, ఇ 2) ఎ, సి, బి, డి, ఇ
3) ఎ, ఇ, బి, సి, డి 4) బి, సి, ఎ, డి, ఇ

**7. కింది వాటిని జతపర్చండి.**
**పరిశ్రమ — ప్రదేశం**
ఎ. సిర్పూర్ కాగజ్‌నగర్ — 1. కాగజ్‌నగర్ (కుమ్రంభీం)
బి. స్పాంజ్ ఐరన్ పరిశ్రమ — 2. పాల్వంచ (భద్రాద్రి కొత్తగూడెం)
సి. అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ — 3. మంచిర్యాల
డి. ఆజం జాహీ మిల్లు — 4. వరంగల్
ఇ. వజీర్ సుల్తాన్ టొబాకో — 5. అజామాబాద్ (హైదరాబాద్)
1) ఎ-1, బి-2, సి-4, డి-3, ఇ-5
2) ఎ-1, బి-2, సి-3, డి-5, ఇ-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
4) ఎ-1, బి-3, సి-2, డి-4, ఇ-5

**8. 2022, జనవరి 13 నాటికి ఉద్యమ్ (UDYAM) పోర్టల్ ద్వారా ఎంఎస్‌ఎంఈ యూనిట్ల సంఖ్య ఎక్కువగా, తక్కువగా నమోదైన జిల్లాలు?**
1) రంగారెడ్డి, ములుగు
2) మేడ్చల్-మల్కాజిగిరి, ములుగు
3) హైదరాబాద్, నారాయణపేట
4) హైదరాబాద్, ములుగు

**9. 2015-16 నుంచి 2021-22 మధ్య పారిశ్రామిక ఉత్పత్తులు తెలంగాణ నుంచి అత్యధికంగా ఎగుమతి చేసిన మొదటి 3 వస్తువులు ఏవి?**
1) ఫార్మాస్యూటికల్స్, యాంత్రిక ఉపకరణాలు, ఆర్గానిక్ కెమికల్స్
2) ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రికల్ మిషనరీ, ఆర్గానిక్ కెమికల్స్
3) ఫార్మాస్యూటికల్స్, ఆర్గానిక్ కెమికల్స్, ఎలక్ట్రికల్ మిషనరీ
4) ఫార్మాస్యూటికల్స్, యాంత్రిక ఉపకరణాలు, ఎలక్ట్రికల్ మిషనరీ

**10. కింది వాటిలో జతపర్చండి.**
ఎ. T HUB — 1. ఐఐఐ-టీ హైదరాబాద్ (గచ్చిబౌలి)
బి. WE HUB — 2. అంబేద్కర్ యూనివర్సిటీ ప్రాంగణంలో
సి. T Works — 3. రాయదుర్గం
డి. Data Centre — 4. మణికొండ
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**11. నిజాం రాజు ఏర్పాటు చేసిన మొదటి థర్మల్ పవర్ స్టేషన్ ఏది?**
1) చార్మినార్ థర్మల్ పవర్ స్టేషన్
2) హుస్సేన్ సాగర్ థర్మల్ పవర్ స్టేషన్
3) నిజాం సాగర్ థర్మల్ పవర్ స్టేషన్
4) కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్

**12. కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ. హైదరాబాద్ మెట్రోరైలు పొడవు- 69 కి.మీ. (తెలంగాణ సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్-2023 ప్రకారం)
బి. హైదరాబాద్‌లో ఎంఎంటీఎస్‌ను 2003, ఆగస్టు 9న ప్రారంభించారు
సి. 1966, అక్టోబర్ 2న సెంట్రల్ రైల్వేను సౌత్ సెంట్రల్ రైల్వేగా పేరు మార్చారు
డి. సికింద్రాబాద్ జంక్షన్ దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కేంద్రం
1) బి, సి డి 2) బి, డి
3) అన్నీ సరైనవే 4) ఎ, బి, సి

**13. కింది వాటిని జతపర్చండి?**
**పర్యాటక ప్రదేశం — జిల్లా**
ఎ. మన్యంకొండ (వేంకటేశ్వర స్వామి) — 1. మహబూబ్‌నగర్
బి. కొలనుపాక (జైన దేవాలయం) — 2. యాదాద్రిభువనగిరి
సి. పానగల్ (ఛాయా సోమేశ్వరాలయం) — 3. నల్లగొండ
డి. నేలకొండపల్లి బౌద్ధస్తూపం — 4. ఖమ్మం
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-2, సి-4, డి-3

**14. కింది వాటిని జతపర్చండి.**
**విద్యుత్ ప్రాజెక్టు — స్థాపిత సామర్థ్యం**
ఎ. ప్రియదర్శిని జూరాల — 1. 900 మె.వా.
బి. శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం — 2. 2 మె.వా.
సి. పాలేరు మినీ జలవిద్యుత్ కేంద్రం — 3. 234 మె.వా.
డి. హుస్సేన్‌సాగర్ థర్మల్ పవర్ స్టేషన్ — 4. 22.5 మె.వా.
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-1, బి-4, సి-3, డి-2
4) ఎ-3, బి-1, సి-2, డి-4

**15. కింది వాటిలో సరికానిది గుర్తించండి?**
ఎ. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు పొడవు- 158 కి.మీ.
బి. తెలంగాణ రీజియనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్)- 338 కి.మీ.
సి. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం- 2009లో ప్రారంభించారు
డి. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మొత్తం విస్తీర్ణం- 5,500 ఎకరాలు
1) ఎ, బి, సి 2) డి 3) సి 4) బి, డి

**16. కింది వాటిని జతపర్చండి?**
**గ్రంథం — రచయిత**
ఎ. దాస్ క్యాపిటల్ — 1. డబ్ల్యూడబ్ల్యూ రోస్టో
బి. ది స్టేజెస్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ — 2. జేఎం కీన్స్
సి. బిజినెస్ సైకిల్స్ — 3. కార్ల్‌మార్క్స్
డి. జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ — 4. షుంపీటర్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**17. తిరగవేసిన ‘U’ పరికల్పన సిద్ధాంతాన్ని (Inverted U Hypothesis) అభివృద్ధి చేసినది?**
1) నికోలస్ కాల్డర్ 2) గౌతమ్ మాథూర్
3) జోన్ రాబిన్సన్ 4) సైమన్ కుజునెట్స్

**18. పట్టణాల్లో అక్షరాస్యత రేటు ఎంత? (2011 జనాభా లెక్కల ప్రకారం)**
1) 84.98 శాతం 2) 85.98 శాతం
3) 88.98 శాతం 4) 81.98 శాతం

**19. దక్షిణాది రాష్ట్రాల్లో పట్టణ జనాభా శాతం ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. తమిళనాడు బి. కేరళ
సి. కర్ణాటక డి. తెలంగాణ
ఇ. ఆంధ్రప్రదేశ్
1) ఎ, బి, సి, ఇ, డి
2) ఎ, సి, బి, డి, ఇ
3) ఎ, బి, సి, డి, ఇ
4) ఎ, డి, బి, సి, ఇ

**20. కింది వాటిని జతపర్చండి?**
ఎ. బిగ్‌పుష్ సిద్ధాంతం — 1. హర్ష్‌మన్
బి. స్వర్ణయుగం — 2. జోన్ రాబిన్సన్
సి. అసంతులిత వృద్ధి సిద్ధాంతం — 3. రోజన్‌స్టీన్ రోడాన్
డి. పేదరిక విషవలయాలు — 4. రగ్నార్ నర్క్స్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**21. BIMARU రాష్ట్రాల్లో లేని రాష్ట్రాన్ని గుర్తించండి?**
ఎ. బిహార్ బి. మధ్యప్రదేశ్
సి. అసోం డి. రాజస్థాన్ ఇ. ఉత్తరప్రదేశ్
1) సి 2) సి, డి 3) బి, డి 4) ఎ, డి

**22. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను జతపర్చండి?**
ఎ. ఎస్‌డీజీ-5 — 1. విద్య కల్పనలో సమానత్వం
బి. ఎస్‌డీజీ-1 — 2. పేదరిక నిర్మూలన
సి. ఎస్‌డీజీ-4 — 3. లింగ సమానత్వం
1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-3, బి-1, సి-2

**23. సుస్థిరాభివృద్ధి కోసం 2030 ఎజెండాలో ఉన్న మూడు ప్రాథమిక ‘P’లు ఏమిటి?**
1) పావర్టీ, పీపుల్, ప్రాస్పరిటీ
2) పీస్, ప్రాస్పరిటీ, పార్టనర్‌షిప్
3) పీపుల్, ప్లానెట్, ప్రాస్పరిటీ
4) ప్లాన్, ప్లానెట్, పీస్

**24. ఆర్థికాభివృద్ధి ‘ప్లవన దశ (టేకాఫ్ స్టేజ్)’కు చేరుకున్నప్పుడు ఏ రంగ వృద్ధి త్వరితగతిన పెరుగుతుంది?**
1) ద్వితీయ రంగం
2) తృతీయ రంగం
3) విదేశీ రంగం
4) ప్రాథమిక రంగం

**25. సంపూర్ణ మూలధన అకౌంట్ మార్పిడి ఉన్నప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ సరైన విధంగా పని చేయపోతే?**
ఎ. దేశ ఆర్థిక వ్యవస్థ నుంచి భారీ మొత్తంలో మూలధన తరలింపు ఉంటుంది
బి. దేశ ఆర్థిక వ్యవస్థలోకి భారీ మొత్తంలో మూలధనం తరలివస్తుంది
సి. కొంతమంది వ్యక్తిగత పెట్టుబడిదారులు నష్టపోగా, దేశం లబ్ధిని పొందుతుంది
డి. కొంతమంది వ్యక్తిగత పెట్టుబడిదారులు లాభపడగా, దేశం నష్టపోతుంది
పై వాటిలో సరైనవి?
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, డి 4) బి, డి

**26. పంచవర్ష ప్రణాళిక, దాని వ్యవస్థ ఆధారంగా కింది వాటిని జతపర్చండి?**
ఎ. రోలింగ్ ప్లాన్ — 1. 1974-79
బి. రెండో పంచవర్ష ప్రణాళిక — 2. 1978-80
సి. వార్షిక ప్రణాళికలు — 3. 1966-69
డి. 5వ పంచవర్ష ప్రణాళిక — 4. 1956-61
1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**27. కింది వాటిని జతపర్చండి.**
**పంచవర్ష ప్రణాళిక — టార్గెట్ వృద్ధిరేటు**
ఎ. VI — 1. 8 శాతం
బి. VIII — 2. 5.2 శాతం
సి. X — 3. 8.1 శాతం
డి. XI — 4. 5.6 శాతం
1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-3, | 3-2, | 4-4, |
| 5-2, | 6-1, | 7-3, | 8-4, |
| 9-3, | 10-1, | 11-2, | 12-3, |
| 13-1, | 14-4, | 15-3, | 16-2, |
| 17-4, | 18-1, | 19-3, | 20-4, |
| 21-1, | 22-2, | 23-3, | 24-2, |
| 25-3, | 26-1, | 27-3 | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

